



సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు




ఆదివారం 25 అక్టోబరు, 2015 అమరావతి. సంపుటి : 1 సంచిక 4

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక

www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv




రాజధాని శంకుస్థాపనకు విచ్చేయుచున్న
అతిరధమరధులకు మరియు
13 జిల్లాల ప్రజలకు
స్వాగతం - సుస్వాగతం
గల్లా జయదేవ్
గుంటూరు, ఎం.పి.
తెనాలి శ్రావణ కుమార్
తాడికొండ, ఎమ్.ఎల్.ఎ.


రాజధాని శంకుస్థాపనకు విచ్చేయుచున్న
అతిరధమరధులకు మరియు
13 జిల్లాల ప్రజలకు
స్వాగతం - సుస్వాగతం
రాయపాటి సాంబశివరావు
నరసరావుపేట, ఎం.పి.
డొక్కా మాణిక్యవరప్రసాద్,
టి.డి.పి. అధికార ప్రతినిధి
రాజధాని ప్రాంత రాయపాటి సాంబశివరావు
మరియు డొక్కా మాణిక్యవరప్రసాద్ యూత్



అపురూప అమరావతి అంకురార్పణ ఉత్సవ శుభాకాంక్షలు

అఫ్జల్ ఖాన్ & ఎన్ఆర్ఐ ఫ్రెండ్స్ యుఎస్ఎ



సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు









ఆదివారం 25 అక్టోబరు, 2015 అమరావతి. సంపుటి : 1 సంచిక 4 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | www.rajadhanivartalu.com, facebook.com/rajadhaniv | పేజీలు 8 | వెల : రూ. 5.00


### సర్వమత ఆరాధ్యదైవాల ఆశీస్సులు ఆకాంక్షిస్తూ..



# మరో స్వర్ణయుగానికి ముందడుగు





- కొత్త చరిత్ర తొలిపుటగా అమరావతికి 22న నరేంద్రమోదీ శంకుస్థాపన
- రాష్ట్రానికి వరాలపై ప్రకటన ?

**మూడువేల సంవత్సరాలకు పైగా ఉనికి ఉన్న తెలుగుప్రజల చరిత్రలో మరో స్వర్ణయుగానికి శ్రీకారంగా ప్రజా రాజధాని అమరావతికి విజయదశమి**

**- అక్టోబరు 22న భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ శంకుస్థాపనోత్సవం నిర్వహించనున్నారు.**

కొత్తరాజధానిగా నామకరణం చేసుకున్న అమరావతి –ప్రజలకు కొత్తది కాదు.

పంచారామ క్షేత్రాలలో ఒకటిగా తెలుగు ప్రజలకూ

బౌద్ధమతాన్ని స్వయంగా బుద్ధుడు బోధించిన మహాక్షేత్రంగా విశ్వవ్యాప్తంగా బౌద్ధులకు –

స్వర్గాధిపతి ఇంద్రుడు స్వర్గలోకానికి రాజధానిగా భారతీయులందరికీ చిరపరిచితమైనది అమరావతి

అంతేకాదు తొలితెలుగురాజ్యం రాజధాని ధాన్యకటకం (ధనకటకం) రాజధాని కూడా ఈ ప్రాంతానిదే కావడం మరొక విశేషం

సమన్యాయ విచక్షణ లేకుండా జరిగిన ఉమ్మడి రాష్ట్ర విభజనలో దిక్కులేని వారిగా రోడ్డున పడ్డామన్న తీవ్ర మానసిక క్షోభకు గురైన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అమరావతి నిర్మాణం గొప్ప విశేషం మాత్రమే కాదూ ఒక వరం

అమరావతి నిర్మాణం శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకూ పదమూడు జిల్లాల్లో ఉన్న ఐదు కోట్ల మంది జనాభాకు మాత్రమే విశేషం కాదు, దేశంలో ఇతర రాష్ట్రాలలో ప్రపంచంలో పలు దేశాలలో ఉంటున్న పది కోట్ల మంది తెలుగు ప్రజలకూ

అమరావతి రాజధాని నిర్మాణం శంకుస్థాపనోత్సవం పర్వదినం.

ఐదు దశాబ్దాలు శక్తి సామర్థ్యాలను కష్టార్జితాన్ని వెచ్చించి అభివృద్ధి చేసుకున్న రాజధానిని కోల్పోయామనే వేదన నుంచి స్వాంతన.

పుట్టుకకు ముందే చిరపరిచితమైన అమరావతి అతితక్కువ కాలంలో అభివృద్ధి కావడానికి–

శాస్త్ర సాంకేతిక నిర్మాణ రంగాల్లో వచ్చిన విప్లవాత్మక పరిణామాలు కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకులాగా ఉపయోగపడతాయి.

కుతుబ్‌షాహీ కాలంలో ప్రారంభమైన హైదరాబాద్‌లో నగరంగా అభివృద్ధి చెందటానికి శతాబ్దాల కాలం పట్టగా –

హైదరాబాద్ జంటనగరాలను మించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన నగరంగా సైబరాబాద్ అతిస్వల్పకాలంలో మూడో నగరంగా అభివృద్ధి చెందటం కళ్లముందు జరిగిందే. ఈ అపూర్వ ఆవిష్కరణకు సూత్రధారుడైన శ్రీనారా చంద్రబాబునాయుడు అమరావతికి కూడా సూత్రధారుడు కావడం శుభపరిణామం.

కొత్తశతాబ్ధంలో నిర్మాణం అవుతున్న అమరావతి నగరాన్ని కొత్త శతాబ్ధానికి అనుగుణంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ఆశిద్దాం.

మనిషి మనస్సు పెడితే అసాధ్యం సుసాధ్యం అవుతుందని రుజువైన సాక్ష్యం.

రామసేతును మించిన మహాప్రయత్నంలో తెలుగు ప్రజలందరూ యాదాశక్తి సహకరించడం అవసరం.

రావా ప్రతినిధి

---

## సామరస్య ప్రబోధం



### సాయి బాబా మానవ శరీర నిర్యాణం విజయదశమి

---

### నిన్న హైటెక్స్.. నేడు హై హైట్స్

# మహా సంకల్పం ప్రాజక్టులు






రాజకీయాలలో పదవులు రావడం, పోవడం సర్వసాధారణం.

ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకునే పనులు చేయడానికి పదవిని ఉపయోగించుకోవడం సాధారణం కాదు.

సమాజ సంక్షేమ బాట నుంచి సొంత ప్రయోజనాల సాధన బాటలో రాజకీయాలు అడుగుపెడుతున్న రోజుల్లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుత కాలానికి అసాధారణ మార్గాన్ని ఎంచుకున్నారు.

అధికారం కోసమే రాజకీయం అనుకునే రోజుల్లో రాజకీయాల్లోకి ప్రవేశించినా – –.. వచ్చిన అవకాశాన్ని మహత్తర కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగించుకోవాలనే మార్గాన్ని ఎంచుకున్నారు.

రాజకీయ రంగంపై ప్రజల్లో విశ్వాసం సడలిపోతున్న రోజుల్లో పనులు చేయడం కత్తి మీద సాము వంటిదే. చేసే పనినిగాక ఆ పని



**అరుదైన అవకాశం**

చేయడంలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అని అనుమానించే రోజుల్లో పనులు చేయాలని అనుకోవడం ఒక విధంగా సాహసమే.

ఆ సాహసంతోనే సమాచార సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతరానికి ఆధునిక ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపును తెచ్చేందుకు హైటెక్ సిటీ పురికొల్పింది.

నాలు శతాబ్దాల చరిత్ర గల హైదరా బాద్‌కు విశ్వపటంలో చోటు కల్పించడానికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్నీ ఆయన ప్రారంభించారు.

చంద్రబాబు నిర్మిం చిన సైబరాబాద్‌కు ప్రపంచ ఐటీ రంగంలో ఏ స్థానం ఉందో అందరికీ తెలిసిందే. సైబరాబాద్ లక్షకు పైగా ఉద్యోగావకాశాలను యువతరానికి కల్పించిన విషయం తెలిసిందే.

ప్రపంచ స్థాయి క్రీడల నిర్వహణకు హైదరాబాద్‌ను కూడా ఇప్పుడు పరిశీలనలోకి తీసుకుంటున్నారంటే చంద్రబాబు హయాంలో నిర్మించిన పలు స్టేడియంలు కారణమనడం వాస్తవం దూరం కాదు.

'భవిష్యత్తుపై కలలు లేని వారు ఏమీ సాధించలేరని మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం తరచూ చెబుతూ ఉండేవారు.

ఆయన రాష్ట్రపతి కాకముందే (అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఎంపిక కావడంలో చంద్రబా బు పాత్ర ఎంతో ఉంది) చంద్ర బాబు ప్రకటిం చిన విజన్ 2020 కార్యక్ర మం పలు విమర్శ లకు, అవహేళనలకు గురైన విషయం తెలిసిందే. ఆధునిక ప్రపంచానికి అనుగుణమైన మార్గంలో పురోగమించడం అత్యవసరమని గుర్తించి అటువంటి కార్యక్ర మాలపై చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవశేష ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయిన సమయంలో పదేళ్ల విరామం తర్వాత చంద్రబాబు మళ్లీ ముఖ్య మంత్రి అయ్యారు.

రాజధాని లేని కొత్త ప్రభుత్వంలో రాజాధాని మాత్రమే – సచివాలయం, శాసనసభ, శాసన మండలి, గవర్నర్, మంత్రుల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు మొదలుకొని ఎన్నో అమర్చుకోవాలి. ఇందుకోసం సమృద్ధిగా నిధులు సమకూర్చుకోవాలి.

గతంలో చంద్రబాబు హయాంలో నిర్మాణమైన సైబరాబాద్ హైదరాబాద్‌కు మూడో నగరం.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నగరంగా రాజధానిని నిర్మించుకుని, ఆ తరువాత మరెన్నో నిర్మించుకోవాల్సి ఉంది.


ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించగలిగిన 2 లో

---

### అమరావతి శంకుస్థాపనకు

## అతిరథ మహారథులు

**దలైలామా, బిగ్ బీ అమితాబచ్చన్, తెలంగాణా ముఖ్యమంత్రి కెసీఆర్‌తో సహా పలువురు ప్రముఖులు అమరావతి శంకు స్థాపన మహోత్సవానికి హాజరు కానున్నారు. ..**







**రావా ప్రతినిధి :** అమరావతి శంకు స్థాపనకు దేశ విదే శాల నుంచి అతి రథ మ హారథులు తరలివస్తు న్నారు. 2,000 మంది వీఐపీలలో వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా 5000 మంది కంటే ఎక్కువ మంది వస్తారని అధికారులు అంచనా

2 లో

---



**రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై మోదీకి రాహుల్ లేఖ**

2 లో



**అక్కరకు వచ్చిన చుట్టం - వెంకయ్య నాయుడు**

2 లో



**కుంభకోణాల క్రతువు - జగన్ మోహన్‌రెడ్డి**

5లో

---

### రాష్ట్ర నలుమూలలనుంచి

# మన నీరు- మన మట్టి కలశాలు

**రావా ప్రతినిధి :** మన ఊరు–మన మట్టి – మన నీరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన కలశాలను మంగళవారం సాయంత్రం శంకుస్థాపన ప్రాంగణానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సభాపతి కోడెల శివప్రసాద్‌తో సహా పలువురు నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన కలశాలను ముందు నాగార్జున యూనివర్శిటి లోని వేదికపై ఉంచి పూజలు చేశారు. అనంతరం ఒక వాహనంలో శంకుస్థాపన సభాప్రాంగణానికి తరలించారు. శంకుస్థాపన తరువాత ఈ కలశాలను భద్రపరుస్తారు. అలానే క్రీడా కారులు వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన సంకల్ప జ్యోతిని ముఖ్యమంత్రి సభా స్థలకి తెచ్చారు. శంకుస్థాపనకు సమయం సమీపించటంతో కార్యక్రమ ఏర్పాట్లను ముఖ్యమంత్రి మంగళవారం సాయంత్రం స్వయంగా పరిశీలించారు. శంకుస్థాపన ఉత్సవానికి పలు దేశాల రాయభారులు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు , పారిశ్రామిక ప్రముఖులతో సహా వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతున్నందున ఏర్పాట్లలలోఎటువంటి పొరపాట్లు జరగకుండా చంద్రబాబు స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలను చేశారు. అతిధులంతా శంకుస్థాపన ఏర్పాట్లపై పూర్తిగా సంతృప్తి చెందేలా జాగ్రత్త వహించాలని మంత్రులను అధికారులను ఆదేశించారు.



నాగార్జున విశ్వవిద్యాలయం వేదికపై మన ఊరు - మన మట్టి కలశాలు

---

## ఘనంగా కనకదుర్గ దేవీ నవరాత్రులు



విజయదశమి రోజు తెప్పోత్సవంతో కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల ముగింపు




ఎడిటోరియల్

## ప్రచారం కొండంత...

చంద్రబాబునాయుడు రాజధాని శంకుస్థాపన కార్యక్రమంకోసం కొండంత ప్రచారం చేపట్టారు. తెల్లవారే పేపరు చూస్తే ఎంత ఖర్చు, ఏంజమానా అంతా పేపర్లిండా అవే వార్తలు ..ఎలా తరలిరావాలి ?ఎంత మట్టి తేవాలి? ఎక్కడనుండి తేవాలి? పుణ్య నదుల నీళ్లు ..అంటూ ప్రజలను పరుగెత్తిస్తున్నారు. ఇంకా జనం తరలిరావాలని ప్రత్యక్ష్యంగా పట్టుకండువా వేసికొని ఆయన నారావారి పల్లెనుండి తెస్తున్న పుట్టమట్టిని పేపర్లలో ఇంతేసి అక్షరాలతో ప్రచురిస్తున్నారు. నారా లోకోశ్‌కూడా ఖాళీగా లేరని తెలపడానికి తాతగారి ఊరెళ్లి నందమూరి రామారావుగారి నివసించిన ప్రదేశం నుంచి మట్టిని సేకరిస్తున్న ఫొటోలు కూడా పత్రికలు మొదటిపేజీలో ప్రచురిస్తున్నా యి. ఇది రాష్ట్రం అంతటా జరిగే సంబరాలని ఎవ్వరినీ ఇంట్లో దసరా జరుపుకోకుండా చేస్తున్నారు. మొదట లక్షమంది వస్తారనాన్నారు. ఆతరువాత సీఎస్ కృష్ణారావుగారు అధికారుల సమావేశంలో మాట్లాడుతూ రెండున్నర లక్షలమంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ప్రధాని మోడీ, విదేశీ ప్రముఖులు, మంత్రులు, ముఖ్యమంత్రులు, రాయబారులు ఎందుకింత హడావుడో అర్థంకాదు. నిజానకి ఇంతమంది తరలిరావడానికి ఎలా సాధ్యమవుతుందని అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారో బోధపడటం లేదు.

అసలు సాదా సీదాగా రాజధాని ప్రారంభ కార్యక్రమాన్ని మొదలుపెట్టి అంగరంగ వైభంగా నూతనరాజధాని ప్రవేశ వేడుకలు జరపొచ్చు కదా అప్పుడైతే రోడ్డు, వాయు,జల సౌకర్యాలు మెరుగ్గా వుండేవి ప్రపంచదేశాలు, ప్రజలు అబ్బురపడే వారు ...

హైదరాబాద్‌నుండే కాకుండా ఎక్కడనుండి వచ్చినా రాజధాని ప్రాంతానికి వెళ్లాల్సింది మాత్రం విజయవాడనుండే, విజయవాడ నుండి గుంటూరుకు వెళ్లాలనుకుంటే కృష్ణానదిని దాటవలసిందే...నదిని దాటాలంటే ఉన్నది రెండే రెండు సాదాసీదా వంతెనలు, అవి విజయవాడలో కనకదుర్గవారథి, రెండోది ప్రకాశం బ్యారేజి ఇవిరెండూ మామూలు రోజుల్లోనే స్కూలు, ఆఫీసుల సమయాల్లో ట్రాఫిక్ కంట్రోల్‌కాక, ట్రాఫిక్ పోలీసులు హైరానా పడుతుంటారు. అలాంటిది దసరా రోజుల్లో ...దుర్గకొండనుంచి ప్రకాశం బ్యారేజీవరకు టెంట్లు వేసి రోజూవారీ నడిచే బస్సులే వెళ్లలేక వెళుతున్నాయి. ప్రకాశం బ్యారేజీనుండి సీఎం ఇంటిమీదుగా కరకట్టను రోడ్డుగా మార్చారు. కాని దానికి కొంచెంకూడా రోడ్డు మార్జిన్‌లేదు. అదేమో వీఐపీలకు కెటాయించిన రోడ్డు మార్గం..ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకునే క్రమంలో రోడ్డు మార్జినుకూడా లేక ఆలోచించడానికి కూడ భయం వేస్తుంది... అదికాకుండా సీతానగరం దగ్గర బ్రిడ్జికూడా చిన్నదే దానిలో ఒక వాహనమే వెళటానికో, వస్తానికో ఉంటుంది. దాన్ని దాటివస్తే తాడేపల్లిలో మరో వంతెన దానిమీద బస్సువెళుతుంటే మనిషి నిలబడే చోటుకూడా ఉండనంత చిన్నది. ఉండవల్లి సెంటరు మీదుగా వస్తే అన్నీ చిన్న రోడ్లే , ఇప్పటికిప్పుడు రోడ్డు కిరువైపులా ఉన్న ఇళ్లను తీసి కనీసం అరవై అడుగుల రహదారివేయటానికి కూడా లేదు. దాన్ని దాటి వస్తేనే పంటపొలాలు ఉన్నాయి. అక్కడ రోడ్లు వెడల్పు చేశారు. అయితే ముందు విజయవాడనుంచి ఇక్కడవరకు వస్తేనే కదా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఉండేది. ఇక గుంటూరునుంచి రావలసి ఉన్నా మధ్యలోఅన్నీ చిన్న చిన్న ఊర్లు మామూలురోడ్లు, పల్లెవెలుగు వెళుతుంటేనే మనుష్యులు ఆపక్కకి ఈపక్కకీ తప్పుకోవడానకి కూడా ఉండదు. దానికితోడు ఇరుకు సందులు, ఈ సమయంలో రాజధాని కార్యక్రమానికి అందరూ తరలివచ్చి చరితార్ధులవ్వాలని ప్రభుత్వ ప్రకటనలు...

కొత్త అల్లుళ్లు, కొడుకులు పట్టణాల్లో ఉద్యోగాలు చేస్తూ, ఫాస్టు ఫుడ్‌తో నాలిక చచ్చిపోయిన వారంతా రెండురోజులు అమ్మచేతి కమ్మదనం రుచిచూడాలని వాళ్లంతా ఇళ్లకు చేరుకోవాలంటే బస్సులన్నీ రాజధానికే కెటాయించారు.

రాష్ట్రంలో కొత్తప్రభుత్వం వచ్చినదగ్గరనుండి కంటిమీద కునుకులేకుండా సమీక్షలు, సమావేశాలు, వీడియో కాన్ఫరెన్సు అంటూ అధికారులను తరుముతున్న చంద్రబాబునాయుడు పండుగరోజు రాజధాని ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటంతో ఉద్యోగుల పరిస్థితి పెనం మీదనుండి పొయ్యిలో వేసినట్లయ్యింది. చంద్రబాబునాయుడు దసరా పండగకు కూడా సెలవలు లేకుండా నిద్రహారాలు లేని చాకిరీ చేయిస్తున్నారు. సేదతీరటానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. కొత్తరాష్ట్రం అభివృద్ధిచెందటానికి ఎక్కువ కష్టపడాల్సిందేనని అందరికీ తెలుసు... కాని మనం మనుష్యులం ..యంత్రాలం కాదు తప్పని సరిగా కుటుంబసభ్యులతో సేదతీరటం అవసరం...

క్రమశిక్షణపేరుతో పైకి పెదవికదపక పోయినా అత్యున్నత అధికారుల నుండి చిన్న స్థాయి ఉద్యోగుల వరకు ఎంతో మానసిక వేధనను మౌనంగా అనుభవిస్తున్నారు. మెరుగైన సేవలు ఉద్యోగుల నుండి రాబట్టాలంటే చంద్రబాబు నాయుడు ఈ విషయంపై తప్పకుండా ఆలోచించాల్సిందే...

## ఆకాశంనుంచే ఫోటోలు

ఆకాశంనుంచే రాజధాని ప్రాంతంలో ఫోటోలు తీయటానికి డ్రోన్ సర్వేను రాయపూడిలో ప్రారంభించారు. స్థానికులంతా సంభ్రమాశ్చర్యాలతో వాటిని పరిశీలించారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి నగరం శంకుస్థాపనను ఈ నెల 22న అంగరంగ వైభవంగా తయారయ్యే వేదికకు, ప్రధానికి, విదేశీప్రతినిధులకోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే ఏ వాహనం అయినా విజయవాడ లేదా గుంటూరు లనుండే రావాల్సి ఉంటుంది. రెండునగరాలకు 40 కిలో మీటర్ల దూరం ఉంది. ఈ మొత్తాన్ని ఈ మొత్తాన్ని సీసీ కెమెరాలతో అనుసంధానం చేసి భద్రతను పర్యవేక్షిస్తారు. ప్రధాని రాక సందర్భంగా కేంద్ర నిఘా వర్గాలు కొన్ని సూచనలు చేశాయి. వారు పోలీసు ఉన్నతాధికారులను కలిశారు.

పోలీసు శాఖకు చెందిన హెలికాప్టర్లకు తోడు కేంద్ర పోలీసు శాఖ నుంచి కొన్ని ప్రత్యేక హెలికాప్టర్లు రప్పించనున్నారు. వాటిన నుంచి చాపర్ల సహాయంతో కొందరు పోలీసు సిబ్బంది గాల్లోనే ఉంటూ ఆ రోజు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. భూమిమీదనుండి కూడ భద్రతను కట్టుదిట్టం చేయనున్నారు. విదేశాలనుంచి కంపెనీ ప్రతినిధులు వచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టాలన్నా భద్రతాచర్యలు ముఖ్యం కాబట్టి దీనికి ప్రథమ ప్రాధాన్యత నిస్తున్నారు.

## నిఘా నీడలో రాజధాని ప్రాంతం

**రావా ప్రతినిధి,రాజధాని:** సభా ప్రాంగణంలో ఫ్లైయింగ్ కెమెరాలు ఉంచుతున్నారు. వాటిని భద్రతాధికారులు రిమోట్ కంట్రోల్ సా యంతో భూమినుంచి 29 మీటర్ల ఎత్తుదాకా పంపి వాటిద్వారా ఫో టోలు చిత్రీకరిస్తారు. వీటితో ఏగ్యాలరీలో ఏంజరుగుతుందో పోలీ సులు తెలుసుకుంటారు. జేబుదొంగల ను నివారించేందుకు, ఘర్ష ణవాతావరణం ముందే గమనించే అవకాశం దీనివల్ల ఉంటుంది. మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో ఉపయోగించడం ఇదే మొదటిసారని పోలీస్ అధికారులు తెలిపారు.

# ఘనకీర్తి చరిత్రలో గతుకులు..

# పునర్వైభవనానికి పాఠాలు




**మధురమైన భాష – మమత పంచే మనసు**

**– మహోన్నత మేధస్సు**

**– మిన్నంటే ఆత్మగౌరవం తెలుగు ప్రజల బలం.**

**క్షణికోద్రేకం, అనైక్యత బలహీనత.**

భారత దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నివసిస్తున్న దాదాపు పదికోట్ల మంది ప్రజలు కాక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో, విదేశాలలో నివసిస్తున్న తెలుగుప్రజలు మరో ఐదు కోట్లకు పైగా ఉంటారు.

ప్రాచీన కాలం నుంచే తెలుగు ప్రజల ఉనికి ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. తెలుగు ప్రజల మూలాలపై భిన్న వాదనలు ఉన్నా – తెలుగు ప్రజలు వారసులనే వాదనను ఎక్కువ మంది విశ్వసిస్తున్నారు. విశ్వామిత్రుడు తన పుత్రుల్లో కొందరిపై ఆగ్రహించి అంధకులను శపించి వెళ్లగొట్టారనే కథ బహుళ ప్రచారంలో ఉంది. అంధకులనే పదం నుంచే ఆంధ్ర అనే పదం వచ్చిందని – ఆంధ్ర పదం భాషకు కాక జాతికి సంబంధించిందని, ఉమ్మడి రాష్ట్ర విభజన ఉద్యమంలో ఆంధ్ర పదాన్ని ప్రాంతానికి ఆపాదించిన సందర్భంగా స్పష్టమైంది. తెలంగాణగా ఇటీవల విడిపోయిన ప్రాంతంలో పూర్వ పాలకులు ఆంధ్ర పదాన్ని విరివిగా ఉపయోగించిన ఆధారాలు ఉన్నాయి. అంధకుల నుంచే ఆంధ్ర పదం ఉద్భవించిందని ప్రముఖంగా చర్చకు వచ్చింది.

విశ్వామిత్రుని శాప ఫలితమో మరేమో గానీ భిన్న భౌగోళిక – పాలనా వ్యవస్థల్లో తెలంగాణ, రాయల సీమ, కోస్తా ప్రాంతాల్లో అభివృద్ధిలో వ్యత్యాసాల్లో – భాష ఒకటే అయినా మూడు ప్రాంతాల్లో సమైక్య భావనను పెంపొందించలేదు. ఈ కారణంగానే తెలుగు ప్రజలు అందరూ కొద్ది కాలానికి మించి ఒకే పాలనలో ఉండలేకపోయారు.

నాలుగున్నర శతాబ్దాల కాకతీయుల పాలన, కుతుబ్‌షాహీ, నిజాం పాలనలో (కొద్ది సంవత్సరాలు మాత్రమే) తెలుగు ప్రజలు అందరూ ఒకే పాలన కింద ఉండగగారు. తెలుగు ప్రజల చరిత్రలో స్వర్ణయుగంగా పేర్కొనే విజయనగర సామ్రాజ్యంలో దాదాపు భారతదేశం మొత్తం పరిపాలించిన ఆంగ్లేయుల కాలంలో కూడా తెలంగాణ ప్రాంతం వేరే పరిపాలనలో ఉండిపోయింది.

భాష ప్రాతిపదికగా రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని స్వతంత్ర భారతంలో కేంద్ర నిర్ణయం తీసుకోవడానికి స్వతంత్రానికి ముందే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని తెలుగు నాయకులు చేసిన తీర్మానమే ప్రాతిపదిక. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తెలుగు ప్రజల ఆలోచనే. ఆ నిర్ణయం ప్రకారమే తెలుగు ప్రజల విశాలరాష్ట్రంగా 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది. మూడు ప్రాంతాల్లో అభివృద్ధిలో వ్యత్యాసాలను సరిచేయలేదనే అభిప్రాయమో– భిన్న పాలనా వ్యవస్థల్లో ఏర్పడిన భిన్న భావాలను సరిచేయలేకపోవడమో – తెలుగు ప్రజలు అందరూ సమైక్యంగా ఉండాలన్న ఆకాంక్షను సఫలీకృతం చేయలేకపోయాయి. స్వార్ధ రాజకీయ ప్రయోజనాలు కూడా అగ్నికి ఆజ్యంలా పనిచేశాయి. భాషా ప్రాతిపదిక తెలుగు ప్రజలకు కలిసిరాలేదు. 57 సంవత్సరాలు విశాల తెలుగు రాష్ట్రంలో ఉన్న తెలుగు ప్రజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలుగా రెండు రాష్ట్రాలుగా 2014లో విడిపోక తప్పలేదు.

తెలుగు ప్రజలు ఒకటిగా ఉండలేకపోయారన్న బాధ తప్పిస్తే – మూడు వేల సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్రలో తమ ప్రతిభా సంపత్తులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ ముద్ర వేయడంలో సఫలీకృతులయ్యారు. విశాల భావంతో భిన్న సంస్కృతులకు, మత విశ్వాసాలకు, అవకాశమిస్తూనే దక్షిణభారతంలో భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడి పరిరక్షించగలిగిన ఘనత తెలుగు ప్రజలది. తెలుగు ప్రజల విశాలభావాలు అనేక మతాలు – ప్రత్యేకించి బౌద్ధమతానికి ఆవకాశం ఇచ్చాయి. ప్రపంచ దేశాల బౌద్ధులను ఆకర్షించిన బౌద్ధక్షేత్రాలు తెలుగు నాటే ఉన్నాయి. జైన, క్రైస్తవ మతాలు కూడా తెలుగునాట విస్తరించగలిగాయి.

ఇక తెలుగు ప్రజల శక్తి సామర్థ్యాలు, ప్రతిభాపాటవాల విషయానికి వస్తే శాత వాహనుల తొలి తెలుగు రాజ్యంనుంచి ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ వ్యవస్థల్లో మనుగడ సాగించిన తెలుగు ప్రజలు దేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలోనూ గుర్తింపు పొందగలిగారు.

నౌకాయానంలో విశేష ప్రావిణ్యంతో క్రీస్తుకు పూర్వమే విదేశీ వ్యాపారంలో ప్రవేశం –

అత్యంత విలువైన వజ్ర వైఢూర్యాలను నేటి రైతు బజారుల్లో కూరగాయల్లాగా బహిరంగ బజారుల్లో అమ్మిన సంపద –

సాంస్కృతిక రంగంలో– సంగీత, సాహిత్య, నృత్య, శిల్ప, చిత్రకళారంగాల్లో ప్రావీణ్యత.

భారత స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర –

భారత త్రివర్ణపతాక రూపకల్పన–

స్వతంత్ర భారతంలో జాతీయ స్థాయిలో లాల్‌బహదూర్‌శాస్త్రి తరువాత కాంగ్రెస్ ప్రధానుల ఎంపికలో –

ఆ తర్వాత కాంగ్రెసేతర ప్రభుత్వాల్లో ఏర్పాటులో కీలక పాత్ర –

ప్రధాన వృత్తి వ్యవసాయం నుంచి ప్రస్తుత ప్రపంచాన్ని శాసిస్తున్న సాంకేతిక సమాచార వ్యవస్థతోసహా వివిధ రంగాలలో నైపుణ్యం – తెలుగు ప్రజల ఘన చరిత్రలో భాగాలే.

ఈ ఒరవడిని కొనసాగిస్తూ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగు ప్రజలు అందరూ ఒకటిగా భావించి తెలుగు జాతి అభ్యున్నతి కోసం విభేదాలను విస్మరించి రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు ఐక్యంగా కృషి చేయగలిగితే తెలుగు ప్రజల గత ఘనకీర్తికి పునర్వైభవం తీసుకురావడం సుసాధ్యం.

## రహదారులన్నీ నవ్యాంధ్రరాజధాని సభాప్రాంగణానికే

**ఆర్‌వీప్రతినిధి, రాజధాని :** నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం కోసం జరుగుతున్న శంకుస్థాపనకార్యక్రమాలు శరవేగంగ సాగుతున్నాయి. ముంబైకి చెందిన ఈవెంట్ మేనేజ్‌మెంట్ విజ్‌క్రాఫ్ట్ ఆధ్వర్యంలో వేదిక, సభాప్రాంగణం నిర్మాణాలు మూడు రోజులు సాగాయి. అనివార్య కారణాల వల్ల విజ్ క్రాఫ్ట్ ఈవెంట్‌మేనేజ్‌మెంట్ చేతులెత్తేయడంతో ప్రభుత్వం బాధ్యతలు చేపట్టింది. మంగళవారం నుంచి పనుల్లో వేగం కన్పించింది. ఈనెల 22 న తేదీన జరిగే శంకుస్థాపన వేడుకలను తిలకించేందుకు వచ్చే అసంఖ్యాకులకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది వేదిక వద్దకు వచ్చేందుకు కొత్తగా ఆరు రహదారులను పున:నిర్మిస్తున్నారు. వెలగపూడి నుంచి వచ్చే గాడిదలడొంక, శ్మశానడొంక, ఉద్దండ్రాయునిపాలెం మోదుగలంకపాలెం నుంచి వెళ్లే ప్రధాని రహదారి, తాళ్లాయపాలెం, నుంచి వేళ్లే భీష్మాచార్యుల డొంకలతోపాటు కరకట్టరోడ్డును అభివృద్ధి చేశారు. వాహనాల్లో వచ్చే అతిథులు సైతం నేరుగా వేదిక వద్దకు వచ్చేందుకు వీలుగా ఉంటుంది.

## మోదీకి రాహుల్ లేఖ

**ఆర్‌వీప్రతినిధి, రాజధాని :** విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు నిర్ధిష్ట కాలపరిమితిని ప్రకటించాలని ప్రధాని నరేంద్రమోడీకి ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతి శంకుస్థాపన చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌కు వెళుతున్న అవకాశాన్ని ఉపయోగించుకొని హామీలను అమలు చేయాలని ఆయన ఈనెల 17న లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన ప్రక్రియ సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు వ్యక్తం చేసిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సానుకూలత ఒక అంశం అని, సమగ్ర అభివృద్ధి కోసం ప్యాకేజీని యూపీఏ ప్రభుత్వం విభజన చట్టంలోనే చేర్చిందని ఆయన పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదాను 2014 ఫిబ్రవరి 20న ప్రధాని మన్మోహన్‌సింగ్ రాజ్యసభలోప్రకటించారు. ఈ ప్రకటన తరువాత యూపీఏ మంత్రివర్గం ఆమోదించి అమలుకోసం ప్రణాళికా సంఘానికి పంపింది. అనంతరం ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిపైనే అయ్యినప్పటికి ప్రత్యేక హోదాతోపాటు అనేక హామీలు పరిష్కారం కాలేదని ఆయన గుర్తుచేశారు. ఆయా హామీల అమలుకు తక్షణమే కృషి చేయాలని ప్రధానిని రాహుల్ కోరారు.

## అతిరథ మహారథులు

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్నారు. వీవీఐపీల్లో అమితా బచ్చన్, పంజాబ్ సీఎం ప్రకాష్‌సింగ్ బాదల్, న్యూఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అస్సాం గవర్నర్ పద్మనాభ బాలకృష్ణన్‌ఆచార్య, తమిళనాడు గవర్నర్ కే రోశయ్య తదితరులు ఉన్నారు. టిబెట్ మతాధికారి దలైలామను కూడా ఆహ్వానించామని అధికారులు తెలి పారు. చంద్రబాబు తోటి తెలుగు వారి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావును కూడా ఆహ్వానించిన విషయం తెలిసిందే. వారిని తోడ్కొని రావడానికి ఏర్పాట్లు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వీరిని గన్నవరం నుంచి రాజధాని ప్రాంతానికి తీసుకురావడానికి రెండు పవన్ హన్స్, మూడు ప్రైవేట్ హెలికాప్టర్లు అద్దెకు తీసుకుంది. ఇంకా మరో రెండు హెలికాప్టర్లు అద్దెకు తీసుకొనే ప్రయత్నంలో ఉన్నారు. ముఖ్యమంత్రి ఛాపర్ విమానం ఉండనే ఉంది. పవన్ హన్స్ హెలికాప్టర్‌లో సిబ్బంది కాకుండా ఎనిమిది మంది కూర్చోవచ్చు. ప్రయివేటు హెలికాప్టర్‌లో ఆరుగురికి అవకాశం ఉంది. ఈ ఏర్పాట్లను చంద్రబాబునాయుడు పర్యవేక్షిస్తున్నారు.

## నిన్న హైటెక్స్.. నేడు హై హైట్స్

(మొదటి పేజీ తరువాయి)

సమర్థత చంద్రబాబుకు ఉన్నదనే విశ్వాసం ప్రజల్లో ఉండ దమే గత ఎన్నికలలో తెలుగుదేశం విజయానికి ప్రధాన కారణం. ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఇచ్చిన అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగానే చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు.

రాజధాని అంటే సచివాలయం, శాసనసభ, శాసన మండలి నిర్మిస్తే చాలని చెప్పిన – చెబుతున్న వారు ఎందరో ఉన్నారు. విదేశీ సహాయంతో రాజధాని నిర్మాణం అంటే రాష్ట్రాన్ని విదేశాలకు తాకట్టుపెట్టడమే అనే విమర్శలూ వచ్చాయి. రెండు లేదా మూడు వేల ఎకరాల భూమి ఉంటే రాజధానికి సరిపోతుందని, వేల ఎకరాలు ఎందుకనే ప్రశ్నలూ వచ్చాయి.

అయితే చంద్రబాబు మాత్రం సచివాలయం, శాసనసభ, శాసనమండలి మాత్రమే రాజధాని కాదని, ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రానున్న వెయ్యి సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రాజధాని నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులను దృష్టిలో పెట్టుకుని నేటి ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు.

ప్రాచీన చరిత్ర పరిశీలిస్తే నదీ పరీవాహక ప్రాంతాల నుంచే మానవ నాగరికత ప్రారంభమైంది. నీరు ఉన్న చోటే పంటలు పండి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అప్పటి మానవుడు విశ్వసించాడు.

ఇటీవల కాలంలో మళ్లీ అదే ఆలోచన మొదలైంది. పచ్చదనం, పర్యావరణాలకు ప్రథమ ప్రాముఖ్యత లభిస్తోంది. అమరావతి ఎంపికకు ముఖ్యకారణం కూడ ఇదే.

సుదీర్ఘమైన సముద్ర తీరం ప్రాంతంతో సహా వివిధ రంగాలలో అభివృద్ధికి అనేక వనరులు ఉన్న రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేయడానికి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించడం అత్యవసరమని గుర్తించి ఆ మార్గంలో కృషి ప్రారంభించారు.

కొత్త రాజధానికి మెట్రో రైలు, ఆరుమార్గాల రహదారులు, రింగ్ రోడ్లు మొదలైన ఆధునిక హంగులు సమకూరే ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

అయితే కొత్త రాజధాని కొద్దిమందికి మాత్రమే అందుబాటులో ఉంటుందనే ప్రచారాలకు ఆస్కారం ఉండకుండా చూడడం అవసరం. అలాగే రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఏ విధమైన నష్టం జరగకుండా చూడాలి. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధితో సహా అన్ని అవకాశాలు లభించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

అమరావతి నిర్మాణంలో రూపొందించిన అన్ని పథకాలు సక్రమంగా పూర్తి చేయగలిగితే అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిలుస్తుంది.

అమరావతికి, చంద్రబాబుకు రేపటి చరిత్రలో స్థానం లభించి తీరుతుంది.

## అక్కరకు వచ్చిన చుట్టం


**రావా ప్రతినిధి :** బీజేపీ విధాన నిర్ణయంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనను సమర్థిస్తూ వచ్చిన శ్రీ వెంకయ్యానాయుడు విభజనకు వ్యతిరేకంగా ఆంధ్రప్రాంతంలో ఉవ్వేత్తున లేచిన ఉద్యమంతో ప్రజల అభీష్టాన్ని గుర్తించినా సమయం మించిపోవడంతో జాతీయ స్థాయిలో పార్టీ నాయకులతో చర్చించలేకపోయినా – విభజనలో ఆంధ్రప్రాంతానికి సమన్యాయం జరిగేటట్లు చేయాలని జాతీయ స్థాయిలో పార్టీనాయకులను ఒప్పించగలిగారు. ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటన చేయడానికి వెంకయ్యానాయుడు చొరవే కారణం. విభజన బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో తన ప్రసంగాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని వివిధ పార్టీల జాతీయనాయకుల దృష్టికి తీసుకు రాగలిగారు. ఆంధ్రప్రాంతానికి న్యాయం వెంకయ్యానాయుడికి సంబంధించినంత వరకు రాజకీయ అంశం కాదు– ఆంధ్రప్రాంతంలో బీజేపీ అభివృద్ధి చెందటంలో భాగం కాదు. నాలుగుదశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ, బీజేపీలో జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగిన శ్రీ వెంకయ్యానాయుడు తన పరిచయాలు, పలుకుబడిని రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడటానికి మనసా, వాచా, కర్మణా, చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. రాజకీయాలలో రాజకీయం మాత్రమే అన్నీ అయిన ఈ రోజుల్లో సొంతరాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి స్వ ప్రయోజనం ఆశించకుండా వెంకయ్యానాయుడు చేస్తున్న కృషి అభినందనీయం.

**మనసా వాచా కర్మణా అంకితం**

రాజధాని ప్రాంతంలో

## సాంస్కృతిక వికాసం

### నాయుడు గోపి విజ్ఞప్తి



**రావా ప్రతినిధి :** ఆకాశ హర్మ్యాలు, ఆరు దారుల రహదారులు మెట్రో రైలు, ఫ్లై వోవర్‌లు, బహుళ అంతస్థుల భవనాలు వంటి ఆధునిక హంగులు మన కొత్త రాజధాని అమరావతికి అవసరమే. అయితే ఆర్థికా భివృద్ధితో సమానంగా మనసిక వికాసానికి దోహదం చేసే సాంస్కృతిక రంగానికి ప్రోత్సా హం అత్యవసరం. రాజధాని నగరంలో సాంస్కృతిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. అని ప్రముఖ నాటక ప్రయోక్త, నటుడు నాయుడు ఒక ప్రకటనలో కోరారు.

## బ్రిటన్ నుంచి అమరావతి శిల్పాలు

**రావా ప్రతినిధి, రాజధాని :** అమరావతికి చెందిన బౌద్ధశిల్ప సంపదను రాష్ట్రానికి తెప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు తెలిపారు. ఇటీవల ఆయన లండన్ పర్యటనకు వెళ్లేముందు జాస్తి వీరాంజనేయుల అనే వ్యక్తి లండన్‌లోని అమరావతి సంపదగూర్చి సీఎస్‌కు లేఖరాశారు. ఆ లేఖ నేపథ్యంలో లండన్ పర్యటనలో బ్రిటీష్ మ్యూజియంలో అమరావతి గ్రాలరీని సీఎస్ సందర్శించారు. 1779లో గుంటూరు కమిషనర్ ఇలియట్ జరిపించిన తవ్వకాల్లో బౌద్ధ సంపదను బ్రిటీష్ మ్యూజియంలో అమరావతి గ్యాలరీ పేరుతో ఉంచారని తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీషువారు మద్రాసు లోని పురావస్తు ప్రదర్శనకు తరలించి ఆతరువాత లండన్‌లోని మ్యూజియంకు తరలించారు. బ్రిటీష్ మ్యూజియంలోని బౌద్ధ సంపదగురించి సీఎస్ పవర్ పాయింట్ జెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబుకు వివరించారు. దీన్ని వెనక్కి తెప్పించాల్సిందిగా ముఖ్యమంత్రి వెంకయ్యానాయుడుకు లేఖ రాశారు. రాజధాని నిర్మాణ ప్రారంభ ఉత్సవానికి ఎలాగైనా వీటిని బ్రిటీషునుంచి తెప్పించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.




రాజధాని శంకుస్థాపనకు

## పుణ్యజలాల తరలింపు

**రావా రాజధాని ప్రతినిధి :** రాజధాని అమరావతి శంకుస్థాపనకు దేశంలోని అన్ని పుణ్యనదుల పవిత్ర జలాలను తీసుకు వచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులు, ఉపనదులు, ఇతర పవిత్ర ప్రాంతాల నుంచి శంకుస్థాపన, పక్కాప్రణాళికతో, పెద్దఎత్తున ప్రజల భాగస్వామ్యంతో అత్యంత వైభవంగా జరుగుతుంది. అమరావతి లోగోకోసం కళాకారుల మధ్య పోటీలు నిర్వహించారు. దీనికోసం ప్రవాసాంధ్రులు కూడా తమ నైపుణ్యాలకు పదును పెట్టారు. రాజధాని శంకుస్థాపనకు అనవసర వ్యయం వద్దని ఆయన సూచించారు. ఈనెల 13 నుంచి 21 తేదీవరకు జిల్లా స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రమంతటా పండగ వాతావరణం నెలకొల్పారు. అమరావతి సంకల్ప జ్యోతిని ప్రతి గ్రామం నుంచి ఆయామండలాలకు అక్కడినుంచి జిల్లాకేంద్రాలకు ప్రదర్శనగా తీసుకురానున్నారు. జిల్లాకేంద్రంనుంచి గుంటూరు- విజయవాడ మధ్యలో నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణం వద్ద చంద్రబాబు స్వయంగా స్వీకరించారు. ప్రతి గ్రామంనుంచి పుట్ట, చెరువులు, కాలవల నుంచి మట్టిని, క్రైస్తవుల చర్చిలనుండి మట్టిని నీటిని మంత్రులు సేకరించారు. రాజధానికి భూములిచ్చిన ప్రతిరైతుకూ ప్రభుత్వం తరుపున ప్రత్యేక ఆహ్వాన పత్రికనిచ్చి, ఆఫ్కోనుండి కొనుగోలు చేసిన నూతన వస్త్రాలను అందచేశారు.

## భారీవేదిక


**రావా రాజధాని ప్రతినిధి :** శంకుస్థాపనకు నిర్వహించే బహిరంగ సభ ప్రధాన వేదికను 15 అడుగుల ఎత్తున నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం ప్రాధమికంగా నిర్ణయించింది. ప్రధాన వేదికపై ప్రధాని నరేంద్రమోడీతోపాటు సింగపూర్ , జపాన్‌ల ప్రతినిధులు ,గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రులు ఉంటారు. దీనికిఅభిముఖంగా రెండువైపులా చెరొక వేదిక ఉంటుంది. ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యఅతిధులను వీటిపైకి ఆహ్వానిస్తారు. వీటికి ముందు 8 అడుగుల ఎత్తున మరో వేదిక ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు.

## దసరా సందర్భంగా బ్యాంకులకు 5రోజుల సెలవు

**ఆర్‌వీ ప్రతినిధి,రాజధాని :** దసరాసందర్భంగా ఈనెల మూడవవారంలో వరుసగా 5రోజులు బ్యాంకులకు సెలవులు వచ్చాయి. ఇన్నిరోజులు బ్యాంకులు పనిచేయకపోతే ఆర్ధిక లావాదేవీలు స్తంభించే ప్రమాదం ఉందని ఆర్ధికవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 21న, మహర్నమి, 22న, విజయదశమి, 23న మొహర్రం, 24 తేదీ నాలుగవ శనివారం, 25 ఆదివారం కావడంతో బ్యాంకుపనిదినాలకు ఆటంకం ఏర్పడింది. 26న,బ్యాంకులు తెరచుకుంటాయి.

## 13 హెలీప్యాడ్లు

రాజధాని శంకుస్థాపన ప్రాంతంలో 13 హెలిప్యాడ్లు సిద్ధంచేశారు. బుధవారం స్థలాన్ని చదునుచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సభాప్రాంగణం, పార్కింగ్, రోడ్లు కోసం 75 ఎకరాలు వినియోగి స్తున్నారు.




## బాబు...దుబారాపై నిలదీస్తున్న వామపక్షాలు

**రావా ప్రతినిధి,రాజధాని :** ప్రజాసంక్షేమాన్ని విస్మరించి రాజధాని శంకుస్థాపన పేరుతో కోట్లాది రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుర్వినియోగం చేయడాన్ని వామపక్షాలు నిలదీస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం పేరుతో కార్పొరేట్ పాలన సాగిస్తున్నారని, రాజధాని నిర్మాణానికి శంకుస్థాపనకోసం కోట్లరూపాలయ ప్రజాధనాన్ని దుబారా చేయడాన్ని వారు తీవ్రంగా నిరశిస్తున్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉందని, ఖజానా ఖాళీ అయ్యిందని చెబుతూ ఖర్చులకోసం ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్ట తీసుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలోదుర్భిక్ష పరిస్థితులుంటే, రైతుల ఆత్మహత్యలు పాల్పడుతున్నా చంద్రబాబు సింగపూర్, జపాన్ కంపెనీలమెప్పుకోసం గొప్పలు చేస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి నిధులు లేవంటున్న ముఖ్యమంత్రి గోదావరి పుష్కరాలకోసం రూ1650 కోట్లు వెచ్చించారని సీపీఐ కార్యదర్శి కె. రామకృష్ణ, ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేట్ సంస్థలకు కార్పెట్ పరుస్తూ సామాన్య జనాన్ని విస్మరిస్తున్నారని సీపీఎం కార్యదర్శి బాబురావు దుయ్యబట్టారు. రాష్ట్ర భవిష్యత్‌ను అధోగతిపాలు చేస్తున్నారని ఈ వైఖరిని విడరనాడాలని వారు కోరారు.







## వంద విమానాలు

**రావా రాజధాని ప్రతినిధి :** రాజధాని ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీతో సహా దేశ, విదేశ ప్రముఖులందరూ ప్రత్యేక విమానాల్లో తరలిరానున్నారు. ఈ విమాన సర్వీసులను పార్కింగ్‌కోసం రాజమండ్రి తిరుపతి,హైదరాబాద్, విశాఖపట్నం విమానాశ్రాయలను వినియోగించుకునేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఉత్స వానికి 1500 మంది వీవీఐపీలు రానున్నారు. ప్రత్యేక విమాన సర్వీసులు 100పైగా వస్తాయి. వాటిని నిలిపేంత సామర్ధ్యం గన్నవరం విమా నాశ్రయానికి లేదు. అందుకే తాత్కాలిక పార్కింగ్ కోసం మిగతా విమానాశ్రయాలను వినియోగి స్తున్నారు. రాజమండ్రి విమానాశ్రయంలో రెండు, తిరుపతిలోరెండు,( పార్కింగ్)విశాఖలో ఆరు ఉన్నాయి. శంషాబాద్ విమానాశ్రయంలో 60 విమానాలను పార్కింగ్‌కు పెడతారు.




























## ప్రధానికి దసరా ఇక్కడే ..

రావా ప్రతినిధి, రాజధాని : రాష్ట్ర రాజధాని ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ప్రధాని మోడీ ఉదయం 9.25 గంటలకు ఢిల్లీనుండి బయలుదేరుతారు. 11.50కి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుం టారు. ఉదయం11.55 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో అమరావతికి పయనం, 12.25కి అమరావతి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.30కి రాజధాని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకుని 1.45 వరకు కార్యక్రమంలో పాల్గంటారు. 1.50లకు శంకుస్థాపన నుండి రోడ్డు మార్గంలో అమరావతి మెలిప్యాడ్‌కు వెళతారు. మధ్యాహ్నం2 గంటలకు అమరావతి హెలిప్యాడ్‌నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 2.30లకు ప్రత్యేక విమానంలో తిరుపతి బయలుదేరుతారు. 3.30 నుంచి 3.45 గంటల వరకు విమానాశ్రయంలో గరుడు టెర్మినల్ ప్రారంభోత్సవంలో పాల్గంటారు. 3.50లకు అక్కడి నుంచి రోడ్డుమార్గంలో శ్రీసిటీలో మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌లను పారంభోత్సవం చేస్తారు. సాయంత్రం 4.20లకు శ్రీసిటీ నుండి రోడ్డుమార్గంలో 5 గంటలకు తిరుమల పద్మావతి అతిథి గృహానికి చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి 5.10 వరకు అక్కడ విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 5.15కు పద్మావతి అతిథిగృహంనుంచి బయలుదేరి శ్రీవారి దర్శనానికి చేరుకుంటారు. సాయంత్రం 6.15లకు శ్రీవారి దర్శనంలోపాల్గంటారు. అనంతరం పద్మావతి అతిథి గృహానికి చేరుకుంటారు. సాయంత్రం 6.55 తిరుపతి ఎయిర్‌పోర్టుకు చేరుకొని, రాత్రి 7 గంటలకు ఢిల్లీ బయలుదేరి వెళతారు.

# మూడువేల మంది ముస్లిం సోదరులతో ప్రార్థనలు


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్

**రావా ప్రతినిధి, రాజధాని :** సర్వమత ప్రార్థనల్లో భాగంగా నూతన రాజధాని అమరావతి శంకుస్థాపన ప్రాంగణంలో సోమవారం ముస్లిలు ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్సీ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో మూడువేల మంది ఈ ప్రార్థనల్లో పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో అధునాతన, అత్యున్నత రాజధాని ర్మాణం చేపట్టారని, ఈ మహాసంకల్పానికి ప్రతిఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. రాజధాని నగర నిర్మాణానికి ఎటువంటి అవాంతరాలు రాకుండా త్వరితగతిని పూర్తవ్వాలని వారు ప్రార్థనలు చేసి మనమట్టి మన నీరునును సమర్పించారు. యువనాయకుడు ముఫ్తీ మహ్మద్ ఫారూఖ్ నాయకత్వంలో పెద్దసంఖ్యలో ముస్లిం యువకులు కూడా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ న్యాయవాదులు, డాక్టర్లు,యువ ఇంజనీర్లు పాల్గని త్వరలో రాజధాని నిర్మాణం జరగాలని కోరారు.



ప్రార్థనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫారూఖ్ యూత్ బ్యానర్

## అతిథులకు కమ్మని విందు

**ఆర్‌వీప్రతినిధి, రాజధాని** : శంకుస్థాపన కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అందులో భాగంగా దేశ విదేశాల నుంచి వచ్చే ప్రముఖులకు ప్రత్యేకంగా తయారు చేయించిన జ్ఞాపికలు బహూక రిస్తారు. అత్యంత ముఖ్యులు ప్రముఖులకు తెలుగువారి రుచులు తెలియజసేలా భోజనాలు ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా అధికారు లకు బాధ్యతలు అప్పగించారు. ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలం దరికీ భోజన వసతులు కల్పించడానికి ఏర్పాట్లు చేశారు. లక్ష మంది భోజనాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు రూ 1.50 కోట్లు ఖర్చుపెడుతున్నారు. అతిథులకోసం గుంటూరు జిల్లాలో వసతి ఏర్పాటుకు అతిథి గృహాలను గుర్తించారు. ఇందులో ఏకేటగిరి ఏసీ గదులు, 31, బీ కేటగిరి ఏసీ గదులు 210, నాన్‌ఏసీ బీ కేటగిరి గదులు 100, సీ కేటగిరి గదులు 100 ఏర్పాటు చేశారు. 1000 మంది అత్యంత ముఖ్యులు, 5 వేలమంది వీఐపీలకు ప్రత్యేకంగా తయారుచేయించిన జ్ఞాపికలు అందిస్తారు. ప్రధానవేదిక, సాంస్కృతిక వేదికను ప్రత్యేకంగా నిర్మించారు. 25 వేలమంది రైతులు కూర్చునేందుకు కార్పెట్‌తోపాటు రెయిన్‌ప్రూఫ్ పందిళ్లు వేస్తారు. ఎండవేడి తగలకుండా పందిళ్లు వేసి 90 వేలమంది ప్రజలు కూర్కొనేలా ఏర్పాట్లు చేశారు. ప్రధానవేదికతో పాటు గ్రీన్‌రూం ఏర్పాటు చేస్తున్నారు. లక్షమంది జనం ఒకే చోట ఉన్నందును పారిశుద్ధ్యలోపం తలెత్తకుండా , మొబైల్ మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఇందుకోసం సుమారు రూ. 30 లక్షలు వెచ్చించారు. అమరావతి నగరానికి శంకుస్థాపన చేస్తున్న ప్రాంతం పొలాల నడుమ ఉంది. ఏ ప్రాంతంతో ఉన్నా సులువుగా చేరుకుంటానికి అనువుగా అన్నివైపులనుండి రోడ్లు వేస్తున్నారు వీఐపీ వాహనాల పార్కింగ్ 200 ఎకరాలు భూమిని చదును చేశారు.



## ప్రధాని తీపికబురుకు

# ప్రజల నిరీక్షణ

**రావా ప్రతినిధి, రాజధాని :** సమన్యాయంలేని విభజనలో ఆంధ్రప్రాంతానికి జరిగిన తీవ్ర నష్టాన్ని సవరిస్తూ రాజధాని శంకుస్థాపన ఉత్సవంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేస్తారని అధికార పక్షనాయకులే కాక, కోట్లాధి తెలుగుప్రజలుకూడా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. విభజన సమయంలో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని కేంద్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నా ఇప్పుడు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని చెప్పటం మాటమార్చటంగా ప్రజలు భావిస్తున్నారు.

విభజన బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆంధ్రప్రాంతానికి ఐదేళ్లు ప్రత్యేక హెూదా కల్పిస్తామని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటన చేయగా –

ఐదేళ్లు కాదు పదేళ్లు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరిన బీజేపీ నాయకులు ఇప్పుడు ప్రత్యేక హెూదా విభజన చట్టంలో లేదని చెప్పటం ప్రత్యేక హెూదాను నిరాకరిస్తున్నట్టే అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

ప్రత్యేక హెూదాపై ప్రతిపక్ష నాయకుల ఆందోళనలో భాగంగా ప్రధాన ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల ఏడురోజుల నిరాహార దీక్షతో సహా పలుమార్లు ఆందోళనలు చేశారు. ప్రత్యేక హెూదా ఇవ్వలేకపోయినా అంతకంటే హెచ్చు ప్రయోజనాలు కల్పిస్తామని చెబుతున్న కేంద్రనాయకులు – చేసేది ఏమిటో చెబితే బాగుంటుందని సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా బహిరంగంగానే కోరారు.

ప్రతిపక్షాల ఆందోళలనూ అంతకుమించి ప్రజల ఆవేదనను దృష్టిలో ఉంచుకొని ప్రజలను శాంతపరిచే విధంగా రాజధాని శంకుస్థాపనోత్సవంలో ప్రధాని మోదీ తీపి కబురు చెబుతారని, అధికార పక్షనాయకులు, కోట్లాది ప్రజలు విశ్వసిస్తున్నారు. వారి విశ్వాసం నిజమౌతుందా అనే విషయం చెప్పాలంటే22 దాకా వేచి చూడాల్సిందే...

## శంకుస్థాపనకు 'రాజశిల'

### గండికోట రాజవంశీయుల వితరణ

రావా రాజదాని : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమానికి గండికోట రాజవంశీయులు సీఎం చంద్రబాబుకు 'రాజశిల'ను బహూకరించారు. శంకుస్థాపనలో దీనిని వినియోగించాలని రాజవంశీయుడైన పెమ్మసాని ప్రభాకర నాయుడు కోరారు. కడప జిల్లా గండికోట నుంచి ఈ శిలను తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. పూర్వం రాజధానులను సమర్పించడం సంప్రదాయంగా ఉండేదన్నారు. కడపజిల్లా జమ్మలమడుగుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండికోటకు ఎంతో చారిత్రాత్మక ప్రాధాన్యం వుందని, గండికోటను సాంస్కృతిక వారసత్వ సంపదగా యునెస్కో ప్రకటించే విధంగా కృషి చేయాలని సీఎంను కోరారు. మైలవరం డ్యామ్, చంద్రగిరిలో ఈ కోటకు సంబంధించిన శిల్పాలు, వస్తువులను తెప్పించి గండికోటలో మ్యూజియం ఏర్పాటు చేయాలని ఆయనకోరారు. అంతేకాకుండా నాటి రాజు పెమ్మసాని చిన తిమ్మానాయుడు కాంస్యవిగ్రహాన్ని నెలకొల్పాలని, కోట పరిరక్షణకు చర్యలు తీసుకొని పర్యాటకు ప్రదేశంగా తీర్చిదిద్దాలని చంద్రబాబుకు ప్రభాకరనాయుడు విజ్ఞప్తి చేశారు.







## నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని గ్రామాలు

# నాడు – నేడు


మంగళగిరి నృసింహాలయం

# గతం

### (గత వారం తరువాయి)

## నేడు

కృష్ణానది ఉత్తర వాహినిగా ప్రవహించే ప్రాంతంలో తుళ్ళూరు మండలం మందడం శివారు తాళ్ళాయపాలెం శ్రీ శివస్వామి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించబడిన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ కోటిలింగేశ్వర స్వామి ఆలయం 2004 సంవత్సరం నుండి భక్తులచే విశేష పూజలు జరుపబడుచున్నది. సుమారు పుష్కరకాలం నుండి ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో విజయవాడ నుండి తుళ్ళూరు వెళ్లేమార్గంలో మందడం గ్రామం నుండి సుమారు రెండు కి.మీ. దూరంలో ప్రకాశం బ్యారేజి నుండి సుమారు 6 కి.మీ.ల దూరంలో ఈ దివ్యక్షేత్రం ఉన్నది.

శ్రీ శివస్వామి పూర్వాశ్రమంలో శ్రీనివాసు అనే పేరుతో విజయవాడలో బంగారం వ్యాపారం చేసేవారు.

పరమశివునిపై ఉన్న భక్తితో వ్యాపారానికి స్వస్తి చెప్పి శివలింగాన్ని శిరస్సుపై ధరించి కృష్ణానది తీరం వెంబడి ప్రయాణిస్తూ చివరిగా ఈ ప్రదేశానికి వచ్చి శివాలయాన్ని ఇక్కడ నిర్మించాలని అనుకొని ఆగస్టు 28వ తదీ 2004న శ్రీ శివస్వామి ఇక్కడ పూజలు నిర్వహించారు. దిన దిన ప్రవర్ధమానంగా నాటి నుండి పంచలోహ శివలింగం, రత్న శివలింంం, స్పటిక శివలింగాలను ప్రతిష్ఠించి దేవాలయం నిర్మించారు. వీటి మధ్యలో ప్రధాన ఆలయం నిర్మించబడినది. ఇదే ఆలయ సముదాయంలో పంచభూత శివలింగాలు సిద్ధి బుద్ధి సమేత విఘ్నేశ్వరస్వామి ఆలయం, ప్రత్యంగరాదేవి ఆలయానికి ఎదురుగా శ్రీ చక్రం ఏర్పాటు చేయబడి చుట్టూ పన్నెండు రాసులకు పన్నెండు గంటలు ఏర్పాటు చేయబడినవి. ఏ రాశివారు ఆ రాశి ఎదురుగా ఏర్పాటు చేయబడిన గంటను 12 సార్లు మోగించి పూజలు చేసుకొనుట ఇక్కడి విశిష్ఠత. అలాగే 12 రాశులకు 12 మొక్కలు ఇక్కడ నాటబడి ఉన్నవి. ప్రస్తుతం ప్రతిరోజు శివలింగాలని ఇక్కడ భక్తులచే స్వయంగా ప్రతిష్ఠింపబడుచూ నేటికి లక్ష శివలింగాలను ప్రతిస్ఠించబడి రాబోవు 14 సంవత్సరములలో కోటి శివలింగాలను ప్రతిష్ఠించి మహా దివ్య క్షేత్రంగా వర్ధిల్లేందుకు శ్రీ శివస్వామి కృషి చేస్తున్నారు. అలాగే 2016 కృష్ణా పుష్కరాల నాటికి నవపాషాణ శివలింగాలను భారీ స్థాయిలో ప్రతిష్ఠించాలని దేశంలోని 250 మంది పీఠాధిపతుల సమక్షంలో భారీగా శివలింగ ప్రతిష్ఠ నిర్వహించాలని శ్రీ శివస్వామి ఆకాంక్ష. తాళ్ళాయపాలెంలో ఉన్న దివ్యక్షేత్రం శ్రీ కోటి శివలింగ మహా శైవక్షేత్రంగా పిలవబడుతున్నది. రాజధాని నేపథ్యంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నది.

నవ్యాంధ్ర రాజధానిలో పడమర భాగంలో అనంతవరం గ్రామంలో తిరుమల మాదిరిగా ఎత్తైన కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారు స్వయంభువుగా వెలసివున్నారు. కొండమీద వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సందర్శించుకొనుటకు 864 మెట్ల మార్గం ఉంది. అలాగే సిమెంటు రోడ్డు మార్గం ద్వారా కొండపైకి వాహనంపై చేరుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసంలో ప్రతి శనివారం రోజున భక్తులు వేలాదిగా తరలివచ్చి తిరునాళ్ళ జరుగును. ఫాల్గుణ పౌర్ణమికి శ్రీ స్వామి వారికి 'త్రయానిక కళ్యాణం' మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరుగును. కొండ కింద దిగువ కొండపై శ్రీ సీతారాముల, లక్ష్మణ మూర్తులు కొలువై ఉన్నారు. గ్రామంలో శ్రీ మల్లేశ్వర స్వామివారు కొలువై ఉన్నారు.

కులం ప్రధానం కాదు గుణం ప్రధానమని చెప్పు యదార్ధ గాధ. తుళ్ళూరు మండలం వెంకటపాలెం గ్రామంలో యానాదికులములో సుబ్బమ్మ గర్భమున జన్మించిన పోలయ్య పుట్టుక రీత్యా చిన్నతనములో కాలు అవిటి. కొంత వయస్సు వచ్చేవరకు పొలం పనులకు తల్లిదండ్రులతోపాటు వెళ్ళేవాడు. అతను


కొండపల్లి కిల్లా


కూలి పనులు ఉదయం పూట చేస్తూ ఉండగా అటుగా వెళ్ళే పండ్లు కూరగాయలు అమ్ముకొనేవారు వచ్చి కాళ్ళకు నమస్కరించి వారి దగ్గర పండు ఇచ్చి వెళ్ళేవారు. వారికి ఆ రోజు వ్యాపారం బాగా జరుగు తుందనే నమ్మిక ఉండేది. ఖాళీ సమయంలో గ్రామంలో రోడ్లు ఊడ్చి శుభ్రం చేస్తూ ఉండేవారు. మౌనంగా ఎవ్వరితోను మాట్లాడేవారు కాదు. క్రమంగా గ్రామంలో అతని దివ్యశక్తిని గమనించి వెంకటపాలెం గ్రామంలోని శ్రీ భవాని శంకర దేవాలయంలో అతనిని కొంతకాలం గ్రామస్తులు ఉంచారు. తదుపరి 2006 సంవత్సరములో ఊరికి ఉత్తరంగా శ్రీ సాయిబాబా దేవాలయమును నిర్మించి, దేవాలయం పక్కగా ఒక నివాసం ఏర్పాటు చేశారు. ప్రస్తుతము వివిధ ప్రాంత ముల నుండి అధికారులు, భక్తులు విరివిగా వస్తున్నారు. ప్రతి సంవత్సరము జనవరి 2వ తేదీ వేలాది మందికి అన్నదానం జరుగుతుంది. పోలయ్య స్వామికి ప్రస్తుతం సుమారు 80 సంవత్సరములు. ఒంటిమీద నూలుపోగు లేకుండా ఎల్లవేళల మౌనంగా ఉంటారు.

శ్రీ గురుదత్త అవధూత స్వామిగా భక్తులకు దర్శనమిస్తూ ఉంటారు. ఎటువంటి విరాళాలు స్వీకరించరు. భక్తులు ఎవరైనా కొత్తగా కారు కొని తీసుకువస్తే ఆ కారులో గ్రామం అంతటా మాత్రమే పయనిస్తారు.

విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రిగా 2014 జూన్ 8వ తేదీన గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు రాజధాని ఎక్కడో తెలియని పరిస్థితుల్లో గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయము ఎదురుగా ప్రమాణ స్వీకారం చేశారు. తర్వాత ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం మధ్య ప్రాంతము కృష్ణా నది ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్న ప్రాంతము అయితే రాజధాని అభివృద్ధి వేగంగా ఉంటుందని ఆశించి 29 గ్రామాల పరిధిగా తుళ్ళూరు కేంద్రంగా శాసనసభలో రాజధాని ప్రకటనను శ్రీ నారాచంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ ప్రాంతంలోని భూములను రైతుల నుండి భూ సమీకరణ ద్వారా తీసుకొంటే వారికి మేలు జరుగు తుందని ఆశించి తగిన కార్యాచరణ ప్రకటించారు. దీనికి సంబంధించి రాజధాని ప్రాంత ప్రాధికార అభివృద్ధి సంస్థ (సి.ఆర్.డి.ఎ)ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తుళ్ళూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలో 29 గ్రామాలను రాజధాని ప్రాంతంగా ప్రభుత్వము ప్రకటించి, డిసెంబరు 8వ తేదీ 2014న ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు రాజధాని ప్రాంతములోని మెట్ట ప్రాంత రైతులకు ఒక ఎకరానికి 1000 చదరపు గజాల ఇళ్ల స్థలం, 200 చదరపు గజాల వాణిజ్య స్థలం, జరీబు ప్రాంత రైతులకు 1000 చదరపు గజాల ఇండ్ల స్థలయి, 450 చదరపు గజాల వాణిజ్య స్థలమును అభివృద్ధి పరిచి ఇస్తామని హామీ ఇచ్చారు.


గుంటూరు జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో భూ సమీకరణకు 26 టీములుగా డిప్యూటీ కలెక్టరు నాయకత్వంలో ప్రతిపాదిత రాజధాని ప్రాంత మవడంతో ఏర్పాట్లు చేసి ది. 02-01-2015 నుండి భూ సమీకరణకు నోటిఫికేషన్ విడుదల చేయగా రైతుల అమోఘ స్పందన, ప్రోత్సాహంతో ఫిబ్రవరి 28వ తేదీ నాటికి రికార్డు స్థాయిలో 33,000 ఎకరాల భూ సమీకరణ పూర్తి చేయడం జరిగింది. ఇది ఒక ప్రపంచ రికార్డు. ప్రభుత్వ ఉద్దేశం రాజధాని అంటే విశాలమైన రోడ్లు, నివాస ప్రాంతాల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో అన్ని రకాల కార్యాలయాలకు వ్యాపార సంస్థలు, పార్కులు, చూడ చక్కని ప్రదేశాలతో కూడిన ప్రజా రాజధాని అని అర్ధము. అందువలన 33,000 ఎకరములు భూ సమీకరణ ద్వారా రైతుల నుండి సమీకరించి ఒక పక్క రైతులకు అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించి ప్రజా రాజధాని ఏర్పాటు చేయవలెనని ముఖ్యమంత్రి ఆకాంక్ష. రాజధాని బృహత్తర ప్రణాళికను తయారుచేసే బాధ్యత సింగపూర్ ప్రభుత్వం తీసుకొని 'మే 15వ తేదీలోగా' రాజధాని ప్రణాళిక అందించనుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్దేశయి మొదటి దశ రాజధాని నిర్మాణము 2018 జూన్ 8వ తేదీ నాటికి పూర్తి చేయాలనే దృఢ నిశ్చయముతో ముందుకు సాగుతోంది. ప్రజా రాజధానిలో ప్రతిఒక్కరూ తలా ఒక ఇటుకను సాయం చేయుట ద్వారా ముందుకు వెళ్ళి ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణంలో పాలుపంచుకుందాం......


ఎ.సుధీర్‌బాబు
తహసీల్దార్, తుళ్ళూరు




# స్వయపాలనలో రాష్ట్రానికి తొలి భారీ ప్రాజెక్టులు



శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు

నాగార్జునసాగర్ బ్రహుళార్ధ సాధక పాజెక్టు

పంచవర్ష ప్రణాళిలతో నవభారత నిర్మాణానికి శ్రీకారంచుట్టిన దార్శనికుడు, స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రంలో కృష్ణానదిపై నిర్మించిన రెండు భారీ ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్‌కు శంకుస్థాపన చేశారు.

## హైదరాబాద్ నుంచి లగ్జరీకార్లు



**రావా, రాజధానిప్రతినిధి:** విదేశీ అతిథులను రాజధాని ప్రారంభ ప్రాంతానికి తీసుకువెళతానికి ఖరీదైన లగ్జరీకార్లను విజయవాడ అధికారులు హైదరాబాద్‌నుండి అద్దెకు తీసుకువస్తున్నారు. దానిలో ఆడి,మెర్సిడెస్‌బెంజ్, బీఎండబ్లు, మరికొన్ని కార్లను వారికోసం తెప్పించనున్నారు. వీటిలో అతిథులను రాజధాని ప్రాంతం అయిన ఉద్ధండపాలేనికి తరలిస్తారు. ఇప్పటివరకు అధికారులు 50 లగ్జరీకార్లను బుక్‌చేసినట్లు తెలిపారు.







## శంకుస్థాపన సభకు వ్యాఖ్యాతలుగా సాయికుమార్, సునీత

**రావా ప్రతినిధి :** అమరావతి శంకుస్థాపన సభా నిర్వహణను సినీనటుడు, సాయికుమార్, గాయని సునీతకు అప్పగించారు. సభ ప్రారంభానికి ముందు ప్రఖ్యాత కళాకారుడు శివమణి వాద్య ప్రదర్శన, కూచిభొట్ల ఆనంద్ నేతృత్యంలో మన అమరావతి, రైతుకు వందనం జానపద, కూచిపూడి నృత్యరూపకాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తునారు. 13 జిల్లాల నుంచి తీసుకొచ్చిన కలశాలు, సంకల్ప పత్రాలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని నిర్ణయించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా అధికారులు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.





# తుర్లపాటీయం



**ప్రముఖ పాత్రికేయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రముఖలతో తన అనుభవాలను ఈ వారం నుండి రాజధాని వార్తలు పాఠకులతో పంచుకుంటారు. ప్రతివారం 'తుర్లపాటీయం' పేరుతో శీర్షికను ప్రచురిస్తామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం..**

**- రాజధాని వార్తలు**

"వార్తలలోని వ్యక్తి"

ఆంధ్రజ్యోతి దినపత్రికలో నేను 1991 చివరి వరకు పని చేశాను. ఆ పత్రిక సంపాదకీయ రచయితగా, సండే ఎడిషన్ ఇన్‌చార్జిగా, సినిమా ఎడిటర్‌గా, చివరికి చీఫ్ రిపోర్టర్‌గా – వివిధ బాధ్యతలను నిర్వహించాను. 1960లో "వార్తలలోని వ్యక్తి" శీర్షికను ప్రారంభించాను. ఆ శీర్షికను "ఆంధ్రజ్యోతి"లో దాదాపు మూడు దశాబ్దాలు అవిచ్ఛిన్నంగా నిర్వహించి, రాశాను.ా తరువాత నేను ఆకస్మికంగా ఒక "యాక్సిడెంట్" కు లోనై, ఆ పత్రికకు రాజీనామా చేశాను. ఆ తరువాత "వార్త" దినపత్రికలో జనరంజకమైన ఆ శీర్షికతో ఆయా ప్రముఖుల రేఖా చిత్రాలను రాయవలసిందిగా ఆ పత్రిక సంపాదకవర్గం కోరగా, ఈ శీర్షికను దాదాపు 5 సంవత్సరాలు నిర్వహించాను. ఇంత కాలం ఒకే శీర్షికను ఒకే వ్యక్తి నిర్వహించడం కూడా అరుదైన రికార్డే. అయితే "వార్త" దినపత్రికలో ఈ శీర్షికను ప్రారంభించినప్పుడు నేను దానికి ఇంత ప్రాచుర్యం, ప్రాముఖ్యం లభిస్తుందని భావించలేదు. ఆ శీర్షిక వచ్చే రోజున "వార్త" దినపత్రికను దాని కోసమే కొనేవారున్నట్టు నాకు తెలిసి, ఆ శీర్షికను ఒక్క వారం కూడా మాని వేయకుండా నిర్వహిస్తూ వచ్చాను. ఆ శీర్షికకు ముఖ్యమంత్రులు, మంత్రులు, మేధావులు, రాజకీయ పార్టీల ప్రముఖులు, పత్రికా పఠనం పట్ల ఆసక్తి గల వారు ప్రత్యేక పాఠకులు. చివరకు, 1988లో నాకు జరిగిన ఒక సన్మాన సభలో ఆ తరువాత కేంద్రమంత్రి అయిన డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి నన్నే "వార్తలలోని వ్యక్తి"గా అభివర్ణించారు! ఒక్క మాటలో చెప్పవలెనంటే, ప్రజా జీవితంలో కాని, రాజకీయ రంగంలో కాని నాకు కొంత ప్రాచుర్యం లభించిందంటే, నా ఉపన్యాసాల తరువాత "వార్తలలోని వ్యక్తే" కారణమనడంలో అతిశయోక్తి లేదు!

1992 ప్రారంభంలో నేను "ఆంధ్రజ్యోతి" నుంచి రాజీనామా చేసిన తరువాత ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, సభలలో సమావేశాలలో ఉపన్యాసకుడుగా మరింత ప్రాచుర్యం సాధించాను. ఇక్కడి నుంచి రాయబోయే సంఘటనలు క్రమబద్ధంగా వుండవు. ముందుది వెనుక, వెనుకది ముందు పునరుక్తులు వుండవచ్చు! ఎందువల్లనంటే, ఇది ఇక్కడి నుంచి కేవలం "నా కథ" కాదు ప్రధానమైన ఏకైక జాతీయ పార్టీ కాంగ్రెస్ మాత్రమే.

"చెంప చెళ్లు"

ఆ జాతీయతా భావమే ఒకసారి మా అన్నగారి చేత నా చెంప ఛెళ్లు మనిపించింది! అది 1940వ దశకం. అప్పటికి నా వయస్సు సుమారు పది సంవత్సరాలు. అప్పుడే కృష్ణాజిల్లా బోర్డు ఎన్నికలు జరుగుతున్నాయి. అప్పుడు జస్టిస్ పార్టీ అనే పార్టీ ఎక్కువగా జమిందార్లు, రాజాలు, సంపన్నులతో వుండేది. అప్పటి జిల్లా బోర్డులు అంటే ఇప్పటి జిల్లా పరిషత్తులే. అప్పటిలో జస్టిస్ పార్టీకి, కాంగ్రెసుకు తీవ్రమైన పోటీ. జస్టిస్ పార్టీ బ్రిటిష్ ప్రభుత్వం అనుకూల పార్టీ. కాంగ్రెస్ బ్రిటిష్ సామ్రాజ్య వాద ప్రభుత్వాన్ని దేశం నుంచి వెడలనంపడానికి పోరాడుతున్న జాతీయ సంస్థ. అందువల్ల, నాకు కాంగ్రెస్ పైనే ఆసక్తి, అభిమానం. ఎవరో నా చేతికి కాంగ్రెస్ త్రివర్ణాంచిత జాతీయపతాకాన్ని ఇస్తే, నేను ఎన్నికల రోజున "కాంగ్రెస్‌కు జై, జస్టిస్‌కు తొయ్" అంటూ కేకలు వేస్తూ తిరుగుతున్నాను. ఇది పామర్రు గ్రామంలో మేము ఉన్నప్పటి మాట. నా కేకల సంగతి ఎక్కడో వున్న మా అన్న సుందరరామారావు గారికి ఎవరో చెప్పినట్టున్నారు. ఆయన నా దగ్గరకు వచ్చి "చెంప ఛెళ్ళు" మనిపించారు! గూబగుయ్యి మన్నది! "జస్టిస్ పార్టీకి తొయ్ అంటే ఎంత ప్రమాదమో తెలుసా! వాళ్లే అధికారంలోకి వస్తారు!" అని ఆయన అన్నారు. ఒక ప్రక్క చెంపదెబ్బకు కన్నీరు తిరుగుతున్నా, నేను కూడా రెట్టించిన ఉక్రోషంతో "జస్టిస్ పార్టీకి కాక, కాంగ్రెస్‌కు తొయ్ అనమంటావా! జస్టిస్ పార్టీ వాళ్లు దేశద్రోహులు. కాంగ్రెస్ వాళ్లు దేశభక్తులు!" అన్నాను. ఇంతలో అక్కడికి నలుగురూ చేరేసరికి మా అన్నగారు నన్ను తీసుకుని ఇంటికి వెళ్లిపోయారు!

"కాంగ్రెసు గెలిచిందా"

కాంగ్రెసు గాంధీజీ, నెహ్రూ, రాజెన్‌బాబు ప్రభృతుల నాయకత్వంలో దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేస్తున్నది. 1946లో మద్రాసు అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. అప్పుడు గన్నవరంలో వున్న నేను కూడా ఓటర్లను చేర్పించడానికి కృషి చేశాను. ఎన్నికలకు ముందే నాకు తీవ్ర రుగ్మత చేసి, దాదాపు మూడు నెలలకు పైగా, మంచంలోను, "కోమా"లోను వున్నానని ఇది వరకే పేర్కొన్నాను. ఆ రుగ్మత తగ్గి నేను కళ్లు తెరవగానే వేసిన మొదటి ప్రశ్న "కాంగ్రెస్ గెలిచిందా" అని! ఈ విషయాన్ని ఆ వూరిలో చాలాకాలం వరకు వింతగా చెప్పుకునేవారు! "ఆయనకు ఎంత జాతీయ స్ఫూర్తి!" అని!

నా పై ముగ్గురు మహనీయుల ప్రభావం పడింది. ఈ ప్రభావమే నా వ్యక్తిత్వాన్ని రూపొందించింది. గాంధీజీ, నెహ్రూజీ, "ఆంధ్రకేసరి" ప్రకాశం. అయితే, ఆచార్య ఎన్.జి. రంగా కొన్ని విషయాలలో నన్ను ప్రభావితం చేశారు. ముఖ్యంగా ఎదుటి వారిని గౌరవించడంలోను, మహిళలను, ముఖ్యంగా భార్యను గౌరవించడంలోను! గాంధీజీ అహింస, సత్యనిరతి, నెహ్రూ భావుకత్వం, ప్రకాశం ధైర్య సాహస త్యాగ ప్రవృత్తి – నాపై ప్రభావం చూపాయి. అప్పటిలో ప్రకాశం గారిని పెద్ద గురువు అని, రంగాగారిని చిన్న గరువు అని అనేవాడిని.

బ్రిటిష్ మాజీ ప్రధాని, కరుడుకట్టిన భారత స్వాతంత్ర్యోద్యమ వ్యతిరేకి విన్‌స్టన్ చర్చిల్ ఒకసారి కెనడాలోని భారతీయ హై కమిషనర్‌తో మాట్లాడుతూ "మీ ప్రధాని నెహ్రూ ద్వేషాన్ని, అసూయను జయించాడు. ఇవి మహా పురుషుని లక్షణాలు. ఈ విషయంలో ఆయనకు నా అభినందనలు తెలియజేయండి" అన్నాడు.

ఆ విషయం ఎక్కడో చదివిన తరువాత నేను కూడా ఆ రెండు దుర్గుణాలను జయించాలన్న ఆసక్తి కలిగింది. ఆ విషయంలో నేను చాలా వరకు విజయం సాధించానని వినమ్రతకు భంగం లేకుండా చెప్పగలను!

నెహ్రూ వ్యక్తిత్వం నన్ను ఎంతో ఆకర్షించింది. ఆయనతో మాట్లాడాలనే తహ తహ కూడా ప్రారంభమైనది. 1952లో నవ భారత రాజ్యాంగం ప్రకారం జరిగిన మొదటి జనరల్ ఎన్నికల ముందు నేను ప్రధాని నెహ్రూకు లేఖ రాస్తూ ఆంధ్ర రాజకీయాలను గురించి ఒక జర్నలిస్టుగా ఆయనకు వివరించగోరుతున్నానని, అందువల్ల నాకు అయిదు నిమిషాలు ఢిల్లీలో ఇంటర్వ్యూ ఇవ్వాలని రాశాను.

అయితే, అది ఎన్నికల సమయమైనందున, పండిట్ నెహ్రూ ఏ రోజున ఎక్కడ వుంటారో చెప్పలేమని, అందువల్ల ఆయనకు చెప్పదలచుకున్నది ఒక లేఖ ద్వారా తెలియజేస్తే, పరిశీలిస్తామని ఆయన తరపున కార్యదర్శి శ్రీ ఎస్.పి. ఖన్నా నాకు ప్రత్యేకంగా లేఖ రాశారు.

## మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవారు



**రావా, రాజధాని ప్రతినిధి:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం ఉదయం స్వామివారు మోహినీ అవతారంలో ఓ వాహనంలో పల్లకీల శ్రీకృష్ణస్వామి అవ తారంలో ఆలయ మాడా వీధుల్లో ఊరేగు తూ భక్తులకు దర్శనమిచ్చారు. క్షీర సముద్రాన్ని చిల కగా వచ్చిన హాలాహలం, కామధేనువు, కల్ప వృక్ష, అమృతాన్ని దేవతలకు పంచేందుకు సాక్ష్యాత్తు ఆ మహా విష్ణువే మోహినీ అవ తారంలో రాక్షసులను మైమరిపించి దేవతల కు పంచిపెట్టారన్నది ఇతిహాసం. అందులో భాగంగా మనుషుల్లో ఉన్న రాక్షససత్వాన్ని పాం ˇదోలేందుకు సాక్ష్యాత్తు ఆ మహావిష్ణువే మోహినీ అవతారంలో, పల్లకిలో శ్రీకృష్ణస్వామి అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. మోహనీ అవతారంలో తనను తాను చేసుకుంటే వాహనంపై ఊరేగˇడం ఇక్కడి విశేషం. అన్ని వాహనాలు వాహన మండపానిపకి వెంచేసి అనంతరం ఆలయ మాడా వీధు ల్లో ఊరేగడం సాధారణం. కానీ.. ఈ వాహనం ఆలయం నుంచి నేరుగా మాడా వీధుల్లో ఊరేగడం ఇక్కడి ప్రత్యేకత.

## అమరావతిని శక్తిమంతంగా అభివృద్ధి చేస్తాం

**వీడియో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**రావా, రాజధాని ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రజారాజధాని అమరావతిని శక్తిమంతమైన, ఆకర్షణీయమైన ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు తెలిపారు. ఇచ్ఛాపురం వాహనం మొదటిగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాలకు అన్ని శాసనసభా నియోజకవర్గాల నుంచి వచ్చిన వాహనాలను శోభాయమానంగా వెళతాయని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి మట్టి, నీరు రాజధాని ప్రాంతానికి వస్తుందని, అతి పవిత్రమైన మట్టి, నీరుతో ఇది శక్తిమంతమైన ప్రాంతంగా అవతరిస్తుందన్నారు. 175 శాసనసభ నియోజకవర్గాల నుంచి వాహనాలు కదలివస్తాయన్నారు. శ్రీకాకుళం జిల్లా వాహనాలు, విజయనగరం జిల్లా వాహనాలకు కలుస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ పి.లక్ష్మీనృసింహం మాట్లాడుతూ జిల్లాలోని 147 వార్డులు, 1100 పంచాయతీల నుంచి మట్టి, నీరు సేకరించి సర్వమత పూజలు నిర్వహించడం ద్వారా పంపిస్తున్నామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిలా?లా జాయింట్ కలెక్టర్ వివేక్‌యాదవ్, సీపీవో ఎం.శివరాంనాయకర్, జిల్లా పరిషత్ సీఈవో బి.నగేష్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్.ఇ. ఆర్.రవీంద్రనాథ్, వ్యవసాయశాఖ జేడీ కె.సి.హెచ్.అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.









## స్థానికతపై రాజ్‌నాథ్‌కు సీఎంలేఖ



రావా(ప్రతినిధి, రాజధాని : స్థానికత్వంపై ఉద్యోగులు, విద్యార్థుల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రహోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కు లేఖ రాశారు. తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా స్థానికతపై స్పష్టత ఇవ్వని పక్షంలో రాజధాని తరలివెళ్లడానికి సిద్ధంగా లేమని, ఉద్యోగులు తేల్చిచెప్పారు. దీంతో రాష్ట్ర విభజన జరిగిన మూడేళ్లలోపు అంటే 2017 జూన్ 2లోగా తెలంగాణ నుంచి ఆంధ్రకు తరలివచ్చే వారికి స్థానికత కల్పించడానికి వీలుగా రాజ్యాంగంలోని 371(డి) అధికరణకు సవరణ చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రికి రాసిన లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు వివిధ ప్రాంతాల వారికి విద్య, ఉపాధి, రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు 32వ రాజ్యాంగ సవరణ ద్వారా అధికరణ 371(డి)లను చేర్చారు. దీంతో తమ పిల్లల విద్యా, ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర వర్గాలు ఆందోళన చెందుతున్నాయని చంద్రబాబు లేఖలో తెలిపారు.


ఈసమస్యను పరిష్కరించేందుకు వీలుగా ' దిఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలు ఉత్తర్యు 1974లోని నాల్గోపేరా 'ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ , ఉత్తర్యు1975లోని పేరా సంఖ్య ఏడులో 'రాష్ట్ర విభజన దరిమిలా విభజన తేదీనుంచి మూడేళ్లలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ కు తరలివచ్చే వారు నివసించేందుకు ఎంపిక చేసుకున్న ప్రాంతంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానికతను కల్పిస్తారని చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.


## అతిథులకోసం 1,700 హోటల్ రూములు

**రావా, రాజధానిప్రతినిధి:** రాజధాని ప్రారంభకార్యక్రమంలో పాల్గనే అతిథులకోసం 1,100 రూములు విజయవాడలోనూ, 600 రూములు గుంటూరులోనూ అధికారులు బుక్‌చేశారు. ప్రతి హోటల్ నుండి ఒక బస్సును ప్రత్యేకంగా నడుపుతారు. ప్రత్యేక బృందం అతిథులను ఆహ్వానిస్తుంది. జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి అన్ని కార్యక్రమాలను కంట్రోలు చేస్తుంటారు. వీరందరికోసం ఏడు హెలిప్యాడ్లను యుద్ధప్రాతిపథికన ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రెండింటిని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోనూ, మరోకటి పీడబ్లుడీ గ్రౌండ్‌లోనూ ఏర్పాటు చేస్తున్నారు. అతిథులను ఆహ్వానించడం కోసం 20వేల ఈమెయిళ్లు, 1.5 లక్షల ఆహ్వాన కార్డులను పంపామన్నారు. అంతేకాకుండా వారందరికీ మళ్లీ ఫోన్లుకూడా చేస్తున్నామని అధికారులు తెలిపారు.






ఆంధ్రప్రదేశ్ నూతన రాజదాని శంకుస్థాపనకు

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ) శుభాభినందనలు

డిపాజిట్ల పై ఆకర్షణీయమైన మా వడ్డీ రేట్లు

| Time | పబ్లిక్ | వయోవృద్ధులు |
|---|---|---|
| 15 రోజుల నుండి 45 రోజుల వరకు | 6.50% | 7.00% |
| 46రోజుల నుండి 90రోజుల వరకు | 6.75% | 7.25% |
| 91రోజుల నుండి 179రోజుల వరకు | 7.00% | 7.50% |
| 180 రోజుల నుండి 12 నెలల వరకు | 7.50% | 8.00% |
| 1సంవత్సరము ఆ పైన | 8.00% | 8.50% |

- నెలనెల స్థిర మొత్తాలు జమచేసుకునే రికవరింగ్ డిపాజిట్, ఆర్.డి. ప్లస్ డిపాజిట్ పథకములు కలవు.
- ఐ.ఎఫ్.ఎల్.ఐ వారి జీవిత మరియు ప్రమాద భీమపాలసీ కలవు.
- నగదు బదిలీ, డీ.డీ మరియు లాకర్ల సౌకర్యములు కలవు.
- ప్రతీ రోజు బంగారు నగల పై ఋణములు ఇవ్వబడును.
- ఇంటి నిర్మాణమునకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార, చిన్న సూక్ష్మ పరిశ్రమలకు ఋణాలు మరియు విద్యార్థులు విద్యా ఋణముల ఇవ్వబడును.

శాఖ మేనేజర్స్ : ఫోన్ నెం:

(రాయపూడి) 08645 - 244266 (తుళ్ళూరు) 08645 - 244969

(ఉండవల్లి) 08645 - 273477 (అనంతవరం) 08645 - 281101

(పెనుమాక) 08645 - 249170 (నిడమర్రు) 08645 - 232381

# భారత్ గెలిచింది..క్రికెట్ మురిసింది



దక్షిణాఫ్రికాపై జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంతో క్రికెట్ అభిమానులు మురిసిపోయారు. టి 20 సిరీస్‌ను సఫారీలకు సమర్పించుకున్న టీమిండియా ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి వన్డేలోనూ పరాజయం పాలైంది. దీంతో తీవ్ర విమర్శలు ఎదు ర్కొన్న భారత జట్టు రెండో వన్డేలో తప్పక విజయం సాధిం చాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు అద్భుతమైన కెప్టెన్‌గా రికార్డులు ఉన్నా ధోనీ సామర్థ్యంపై కూడా అనుమా నాలు మొదలయ్యాయి. మొదటి వన్డేలో చివరిలో తడబాటుతోనే మ్యాచ్‌ను వదులుకోవడంతో ఆ సయమంలో క్రీజ్‌లో ఉన్న ధోనీ మ్యాచ్ పినిషర్‌గా విఫలమయ్యాడన్న విమర్శ లు వచ్చాయి. ఈ క్రమంలో మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్ స్టేడియంలో రెండో వన్డే ఈ నెల 14వ తేదీ జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు పేలవంగా ఆడి 247 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు లక్ష్యం సులువుగా సాధించే క్రమంలో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శనతో మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పుకున్నారు. భువనేశ్వర్‌కుమార్, అక్షర్‌పటేల్‌లు చెరో 3 వికెట్లు చొప్పున, హర్భజన్, 2, ఉమేష్ యాదవ్, మోహి త్ శర్మ ఒక్కో వికెట్ చొప్పున తీసుకున్నారు.

**సత్తా చాటిన ధోనీ..**

విమర్శలకు భారత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ బ్యాట్‌తో ఘాటుగా సమాధానమిచ్చాడు. అజేయంగా 92 పరుగులు చేసి గౌరవప్రదమైన స్కోరు సాధించయేందుకు తోడ్పడ్డాడు. ఇంకా తనలో చేవ తగ్గలేదని స్పష్టం చేశాడు. మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్‌గా ధోనీ ఎంపికయ్యాడు. ఈ విజయంతో ధోనీపై, భారత జట్టుపై కొంత ఒత్తిగి తగ్గింది.

### మూడో వన్డేలో ఓడిన భారత్

దక్షిణాఫ్రికా జట్టుపై రెండో వన్డేలో పోరాడి నెగ్గిన భారత్ మూడో వన్డేలో చేజేతులా ఓడింది. మొదట బ్యాటింగ్ చేసిన ప్రత్యర్థి జట్టును 270 పరుగులకు బౌలర్లు కట్టడి చేశారు. లక్ష్యాన్ని సాధించేందుకు బరిలోకి దిగిన టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ధోనీ చెమటోడ్చి మంచి పునాది వేసినా చివరి పది ఓవర్లలో బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడి పెరిగింది. లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ విఫలమవడం, బంతులు తక్కువగా ఉండడంతో భారత్ ఓటమిపాలైంది.గెలవాల్సిన మ్యాచ్‌లను భారత్ సఫారీలకు సమర్పించుకోవడమే అభిమానులకు బాధ కలిగిస్తోంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు జహీర్‌ఖాన్ గుడ్‌బై

ఫాస్ట్ బౌలర్ జహీర్‌ఖాన్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2000లో మినీ ప్రపంచ కప్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి జహీర్ అరంగేట్రం చేశాడు. అనతికాలంలోనే మంచి ఫాస్ట్ బౌలర్‌గా పేరు సాధించాడు. పాత బంతి నుంచి రివర్స్ స్వింగ్ రాబట్టడంలో రాటుదేలిపోయాడు. 2011లో ప్రపంచకప్ టోర్నీలో అద్భుత బౌలింగ్‌తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తన కెరీర్‌లో జహీర్ 92 టెస్ట్ మ్యాచ్‌లు, 200 వన్డేలు, 17 టీ 20లు ఆడాడు. టెస్ట్‌ల్లో 311 వికెట్లు, వన్డేల్లో 282 వికెట్లు, టి 20లో 17 వికెట్లు సాధించాడు. చివరిసారిగా జహీర్ గత ఏడాది ఫిబ్రవరిలో వెల్లింగ్‌టన్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో, 2012 ఆగస్ట్ 4న శ్రీలంకతో చివరి వన్డే ఆడాడు. అదే ఏడాది అక్టోబరు 2న దక్షిణాఫ్రికాతో చివరి టి 20 ఆడాడు. భారత ఉపఖండంలో ఫాస్ట్ బౌలింగ్ పెద్ద సవాలు అని, కానీ2 టీమిండియా పేస్ అటాక్‌ను అతడు గొప్పగా నడిపించాడని బీసీసీఐ అధ్యక్షుడు శశాంక్ మనోహర్ జహీర్‌కు కితాబిచ్చారు. జహీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటాడని, బ్యాట్స్‌మన్ ఎత్తులకు పైఎత్తులు వేయగల సామర్థ్యం బౌలర్ అని గంగూలీ చెప్పాడు. గాయాలు కారణంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని, రోజుకు 18 ఓవర్లు వేయడానికి తన భుజం సహకరించడంలేదని జహీర్ ఆవేదన వ్యక్తం చేశాడు. రిటైర్మెంట్ తర్వాత క్రికెట్‌కు ఏదో రూపంలో సేవ చేస్తానని చెప్పాడు. 2011 ప్రపంచకప్ సాధించడం తన జీవితంలో మధురఘట్టమని తెలిపాడు.
















Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlamudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com


నవ్యాంధ్ర రాజధాని శంకుస్థాపనకు విచ్చేయుచున్న అతిరథమహారథులకు,
13 జిల్లాల ప్రజలకు టిడిపి అభిమానులకు, కార్యకర్తలకు రాజధాని ప్రాంతాలవారికి
నారాలోకేష్‌కి, గల్లా జయదేవ్ యూత్‌కి స్వాగతం - సుస్వాగతం
పువ్వాడ సుధాకర్
టిడిపి నాయకులు




Editor-in-Chief : Pattan H Khan, Printed and Published by him, Owner: Pattan H Khan APTEL14598. Printed at Jagathi Publications Ltd., D.No. 5-625, Vadlamudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist., A.P.. Cell : 94406 62699, email : rv@rajadhanivartalu.com